నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగుళాంబ గద్వాల

బుధవారం 22 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 22, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు : 12 PAGES


కాంగ్రెస్ పార్టీ కరెంట్ కుట్రలకు తెరలేపింది. ఎకరం భూమి నీళ్లు పారేందుకు గంట సమయం సరిపోతుంది. రాష్ట్రంలో ఉన్న 58 లక్షల కమతాల్లో 95 శాతం చిన్న, సన్నకారు రైతులవే. వీళ్లంతా ఎకరం, రెండెకరాలు, మూడెకరాల్లోపు భూమి ఉన్నవాళ్లే. అంటే మూడు, నాలుగు గంటల కరెంట్ ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రైతులు భగ్గుమంటున్నారు. రాష్ట్రంలో కరెంట్ కష్టాలు తెచ్చేందుకు కుట్ర జరుగుతున్నదని అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హస్తం పార్టీ నేతలు అనుసరిస్తున్న తప్పుడు విధానంపై రైతులు, ప్రజల్లో ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంటున్నాయి. వ్యవసాయం చేయని ఆ పార్టీ నేతలకు మూడు గంటల కరెంట్‌పై మాట్లాడే అర్హత లేదంటున్నారు. మూడు గంటల కరెంట్ పంటలకు సరిపోదు.. 10 హెచ్‌పీ మోటర్లతో ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తమవుతున్నది. కాంగ్రెస్ వస్తే మళ్లా గోస తప్పదని హెచ్చరిస్తున్నారు. అలాంటి పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రకటిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల కరెంట్ బాగుందని సంతోషంగా చెబుతున్నారు.

*- నాగర్‌కర్నూల్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ)*

# కర్షకులపై కక్ష

- రేవంత్ వ్యాఖ్యలపై రైతన్న ఆగ్రహం
- 3 గంటల కరెంట్‌పై కన్నెర్ర
- 10 హెచ్‌పీ మోటర్లతో రైతుపై ఆర్థిక భారం
- కాంగ్రెస్ పాలనొస్తే గోస తప్పదని హెచ్చరిక
- 24 గంటల ఉచిత కరెంట్ బాగుందంటున్న కర్షకులు



వివరాలు 7లో..








మహబూబ్‌నగర్‌లో సిద్ధమవుతున్న సభా వేదిక

- జననేత కోసం ఎదురుచూస్తున్న మహబూబ్‌నగర్, కోస్గి
- నేడు రెండు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు

# బాస్ రాక

వివరాలు 5లో..

*జన నేత రాకతో ఉమ్మడి జిల్లా పావనం కానున్నది. బుధవారం పాలమూరు, కోస్గిలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఇప్పటికే 11 నియోజకవర్గాల్లో ప్రచార సభలు గ్రాండ్ సక్సెస్ కాగా.. చివరి మీటింగ్‌ను అట్టహాసంగా నిర్వహించేందుకు బీఆర్‌ఎస్ శ్రేణులు ప్లాన్ చేశాయి. భారీగా జన సమీకరణలో నేతలు తలమునకలయ్యారు. రెండు పట్టణాలు గులాబీమయంగా మారాయి. మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కొడంగల్ సెగ్మెంట్ నుంచి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఎన్నికల బరిలో ఉండగా.. ఈ గడ్డపై నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పీచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది.*

*- మహబూబ్‌గర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

- సీఎం కేసీఆర్ ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి
- వరుస సభలతో పెరిగిన ఎన్నికల వేడి
- గులాబీమయంగా మారిన పట్టణాలు
- భారీగా జన సమీకరణలో పార్టీశ్రేణుల నిమగ్నం
- ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మంత్రులు శ్రీనివాస్‌గౌడ్, పట్నం మహేందర్‌రెడ్డి



ధరణి పాస్‌బుక్కులు వచ్చిన కొత్తలో వాటిని తీసుకునేందుకు క్యూ కట్టిన రైతన్నలు (ఫైల్)

# ధరణి పోతే దళారులే..

వివరాలు 6లో..

- వాళ్లొస్తే పటేల్ వద్ద చేతులు కట్టుకోవాల్సిందే..
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామంటున్న రైతులు
- ధరణి పోర్టల్‌కు జేజేలు కొడుతున్న కర్షకలోకం

## పట్వారీ వ్యవస్థను తెచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర

ధరణిని బంగాళాఖాతంలో వేస్తామంటున్న కాంగ్రెస్ తీరుపై కర్షకలోకం భగ్గుమంటున్నది. మళ్లా పటేల్, పట్వారీ వ్యవస్థ వస్తే రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు తప్పవంటున్నారు. రేవంత్‌రెడ్డి కుటుంబం పటేల్ పట్వారీలు.. వాళ్ల ఇంటి ముందు కావలి కాసే జనం ఇప్పుడు లేరని, దీంతో మళ్లీ పాత వ్యవస్థను తీసుకొచ్చేలా కనిపిస్తుందని ధ్వజమెత్తారు. ఈ వ్యవస్థ తమకు వద్దంటూ ముక్తకంఠంతో రైతులు చెబుతున్నారు. రైతులను ఇబ్బందులు పెట్టాలని చూసే నాయకులు తమకు వద్దని, హస్తం పార్టీ నేతలకు ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నారు. తమకు సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి బాగుందంటున్నారు. నిమిషాల్లో భూ రిజిస్ట్రేషన్, గంటల్లో మ్యుటేషన్ అవుతుండడంతో పోర్టల్‌కు జేజేలు పలుకుతున్నారు.

- మహబూబ్‌గర్, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల

# నడిగడ్డలో కాంగ్రెస్ కుట్రలు

- మూటాముల్లే సర్దుకొని ఎవరు పోతరో త్వరలో తెలుస్తుంది
- జెడ్పీ చైర్‌పర్సన్‌గా జిల్లాలో చేసిన అభివృద్ధి చెప్పాలి
- హస్తం పార్టీ వాళ్లు రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారు
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

12

## అభివృద్ధిని చూసి అండగా నిలవాలి

- సీఎం కేసీఆర్‌తోనే పల్లెల అభివృద్ధి
- అలంపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు
- రాజోళి మండలంలో ప్రచారం

12



పెద్ద తాండ్రపాడులో ప్రచారం చేస్తున్న విజయుడు